## భూభారతి దరఖాస్తులలో అధికారుల సర్వే కీలకం : కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి:** భూభారతి దరఖాస్తులలో అధికారుల సర్వే కీలకమని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్‌లో జిల్లా, మండలాల సర్వే ల్యాండ్‌శాఖకు సంబంధించిన కార్యకలాపాలపై అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు ఎఫ్‌లైన్ పిటీషన్లు, అపిల్స్, డిమార్కెటింగ్‌లు, ప్రజావాణి దరఖాస్తులు, డిస్పోసెల్ ప్రక్రియ గురించి ఆరాతీశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు డిస్పోజల్ చేయాలని అదేశించారు. టిజిఐఐసికి అందించిన భూములు ల్యాండ్ సర్వేయర్ శాఖలో పెండింగ్ అప్లికేషన్లు డిస్పోజల్ చేయాలని, గతంలో జిల్లాకు సర్వే రికార్డులు అన్ని సేకరించుకుని భద్రపరచుకోవాలని ఆదేశించారు. భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఫీల్డ్ వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. సర్వేశాఖపై ఉన్న అపోహలను అన్ని తొలగిపోయేలా అధికారులు వ్యవహరించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు అన్ని డిసెంబర్‌లోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్వేల్యాండ్ ఎడి వినయ్‌కుమార్‌తో పాటు ఉన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థి

**నంగునూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కాబట్టి పోటీలకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి డి.అను ఎంపికయ్యారు. ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి 10వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పాఠశాల సమాఖ్య క్రీడలలో 17 ఏళ్ల లోపు బాలికల విభాగంలో జిల్లా తరపున కబడ్డీ ఆడేందుకు ఎంపికయ్యారు. 17 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో కబడ్డీ ఆటలో డి.అను జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది.

జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రమేశ్ తెలిపారు. కబడ్డీలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ ను, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి డి.అను ను ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు అభినందించారు.



మాట్లాడుతునన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

## నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవు

**-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి**

**కౌడిపల్లి, నవంబరు 4, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా కౌడిపల్లిమండలంలోని ఆశ్రమ పాఠశాల, రాయిలాపూర్ తండాలోని అంగన్‌వాడీ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆశ్రమపాఠశాల విద్యార్థులతో ఆయన మాట్లాడి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నట్లు చెప్పారు. పాఠశాల నిర్వాహకులు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అలాగే తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్నివిధాలుగా నాణ్యమైన భోజనానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి విద్యార్థికి ఆహారం తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు భూక్యా జ్యోతి, డిఈవో రాధకిషన్, బిడబ్ల్యూఓ హేమభార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానందంగౌడ్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్‌రెడ్డి, డిఆర్ డిపిపిడి శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో బాల్‌రాజ్, మహమ్మద్ నగర్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, కౌడిపల్లి తాజమాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్ రెడ్డిలతో పాటు సంబంధిత శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నాణ్యమైన భోజనం అందించాలి...**

**నర్సాపూర్ రూరల్, నవంబరు 4,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజనంలో నాణ్యత సరిగా లేదని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నోటిసులు ఇచ్చి వివరణ ఇవ్వాలని డీఈవోను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం, అభివృద్ధి సేవలు, నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం, విద్యా వసతులు, పిల్లల హాజరు, ఏర్పాటు, నిర్వాహణను తనిఖీ చేసి ప్రత్యక్షంగా అధికారులకు సూచనలు చేశారు. పిల్లలకు మధ్యాహ్న భోజన క్రమంగా, నాణ్యతతో అందించాలని జిల్లా అధికారులతో పాటు సంబంధిత శాఖ సమన్వయం ఉండేలా సూచనలు ఇచ్చారు. వారి వెంట డీఈవో రాధాకిషన్, బిడబ్ల్యూ ఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డీఆర్‌డీఏపిడి శ్రీనివాసరావు, ఎంపీడీవో మధులత, తహసీల్దార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

**అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



మాట్లాడు తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ నవంబరు 4, ప్రభాతవార్త:** విద్యార్థులు, యువత మంచి ఉద్యోగాలు సాధించాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నారని శ్రమిస్తున్నారని ఉద్యోగాల సాధనకుకాదు ఉద్యోగాల కల్పనకు శ్రమించాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా యువజన సంక్షేమ క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా యువజన ఉత్సవాలు, సైన్స్‌ఫెయిర్ 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వివేకానంద స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందజేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు, యువత సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. విద్యార్థులు, యువతలో చైతన్యం నింపేందుకు యువజన ఉత్సవాలలో భాగంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువజనోత్సవాల్లో భాగంగా వివిధ కళాపోటీలతోపాటు సైన్స్ ఫెయిర్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి ఉన్నత స్థాయికి ఎదిగేలా చేయడం కోసం ప్రభుత్వం యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి మొహమ్మద్ ఖాసిం, రాష్ట్ర యువజన సంఘాల నాయకుడు కూన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**వార్త ప్రభావం**

## వేలాడుతున్న విద్యుత్ తీగల పరిశీలన

**పుల్‌కల్, నవంబరు 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని విఠల్ నాయక్ తండా శివారులోని వ్యవసాయ భూముల వద్ద విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారిన సంఘటనను 'ప్రభాతవార్త' ఈ నెల 4న 'ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు' శీర్షికతో కథనాన్ని ప్రచురించగా విద్యుత్ అధికారులు స్పందించారు. వేలాడుతున్న విద్యుత్ తీగలను ఏఈ ప్రసాద్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వేలాడుతున్న విద్యుత్ తీగలను పరిశీలించారు. విద్యుత్ స్థంభాలకు అమర్చిన సపోర్ట్‌వైర్లను రైతులు తొలగించడంతోనే స్తంభాలు వంగిపోవడంతో వైర్లు నేలను తాకే పరిస్థితి వచ్చిందని ఏఈ ప్రసాద్ పేర్కొన్నారు. వరి కోతలు కొనసాగుతున్నందున విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు, వరి కోతలు పూర్తయిన వెంటనే వంగిపోయిన విద్యుత్ స్థంభాలను, నేలను తాకుతున్న విద్యుత్ వైర్లను సరి చేస్తామని ఏఈ ప్రసాద్ పేర్కొన్నారు.



వేలాడుతున్న విద్యుత్ తీగలను పరిశీలిస్తున్న విద్యుత్ ఏఈ ప్రసాద్

# బిటి రోడ్డు పనులు 15 రోజుల్లో పూర్తిచేయాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త** హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె.హైమావతి సమీక్ష సమావేశాన్ని ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యలతో కలిసి నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అధికారులతో కలిసి కొత్తబట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్ అండ్ బి శాఖ హుస్నాబాద్ నుంచి కొత్తపల్లివరకు నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనుల్లో చెట్ల తొలగింపు, ఎలక్ట్రిక్ లైన్ తొలగించడంలో జాగ్రత్తలు తీసుకుంటూ తొలగించాలని అధికారులను ఆదేశించారు. కోహెడ నుంచి సముద్రాల రోడ్ బిటి రోడ్ పనులు 15 రోజులు పూర్తి చెయ్యాలని, హుస్నాబాద్ నుండి రామవరం రోడ్ అక్కన్నపేట నుండి కొత్తకొండ రోడ్ పనులు, ఇతర భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చెయ్యాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్ శాఖలో ఎంజిఎన్ఆర్ ఈజీఏస్ కింద నిర్మాణం చేపడుతున్న గ్రామ పంచాయతీ భవనాలు హుస్నాబాద్ మండలంలో కూచనపల్లి, మడథ, అక్కన్నపేట మండలంలో గొల్లపల్లి, గౌరవెల్లి, చౌటపల్లి, గుబ్బాలి, కట్కూరు, రేగొండ, శ్రీరామ్ తండా, పంతులు తండా, కుందన్వానీ పల్లి, రామవరం, మల్చెరువు తండా, కోహెడ మండలంలో ధర్మారం, వరికోలు, నకిరేకొమ్ముల, పరివేద, నారాయణపూర్ లో గ్రామ పంచాయతీ భవన పనులు జరుగుతున్నట్లు వివరించారు. డిసెంబర్ చివరకల్లా నిర్మాణం పూర్తి చెయ్యాలన్నారు. గాంధీనగర్, పొట్లపల్లి, బల్లు నాయక్ తండా, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బంజేరుపల్లి, చౌటాకుంటతండా, పెద్దతండా, దుబ్బ తండా, బత్తునివాణిపల్లి భూమి కొరత ఉందని గ్రామాల్లో పాత జీపి భవనం వేరొక స్థలం గుర్చి ఇంజనీర్ గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. అంగన్వాడి భవనాలు, కాంపౌండ్ వాల్‌లు జనవరిలోపు పూర్తి అయ్యేలా పనిచెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎస్‌డిఎఫ్ కింద చేపట్టిన పనులు, పిహెచ్‌సి, సబ్ సెంటర్ భవన నిర్మాణాలు, మేజర్, మైనర్ రిపేర్లు పనులను యుద్ధ ప్రాతిపదకన పూర్తి చెయ్యాలని, హుస్నాబాద్ మున్సిపల్‌లో జంక్షన్ డెవలెప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్లేందుకు రోడ్ నిర్మాణం, సుందరీకరణ పనులు ఇతర పనులు నిర్ణిత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ ఉప కేంద్ర పనులు పురోగతిలో ఉన్నవి పూర్తి చెయ్యాలని పూర్తి అయిన వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఆయిల్ ఫామ్ సాగులో వేగం పెంచాలని వరి కోతలు పూర్తి అవుతున్నందున ఇప్పుడే మంచి సమయం రైతులను కలిసి ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సహించాలని అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.





మాట్లాడుతున్న పద్మజారాణి

### మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా
## కృషి చేయాలి : డిఆర్ఓ పద్మజారాణి

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 4, ప్రభాతవార్త :** జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, వినియోగం నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన మత్తు పదార్థాల నియంత్రణ చర్యల సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రఘు నందన్, ఎక్సైజ్‌శాఖ అధికారులు, ఆరోగ్య, విద్య, పోలీసు,ఇతర శాఖల అధికారులు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పెను సవాలుగా మారిందన్నారు. కమిటీలు నామమాత్రంగా కాకుండా బాధ్యతగా పనిచేయాలన్నారు. యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తుపదార్థాలు రవాణా, వినియోగం జరుగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. యువతలో డ్రగ్ వ్యసనం పెరగకుండా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యసన నిర్మూలన కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. సమావేశంలో డిఈఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తిమృతి

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త :** పట్టణంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే...పట్టణంలోని 10వార్డు జ్యోతినగర్‌కు చెందిన చాయి హోటల్ నిర్వాహకుడు పోగుల యాదగిరి(55) రోజు మాదిరిగానే ఇంటి నుండి హోటల్‌కు వెళ్తుండగా ఉదయం 7గంటల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక నుండి బొలెరో వ్యాన్(టిజి 08వి 1925) అతివేగంగా వచ్చి అతని సైకిలు ఢీకొట్టి సుమారు 30 అడుగులదూరంవరకు ఈడ్చు కెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో యాదగిరి తీవ్ర గాయాలు కాగా స్పందించిన స్థానికులు వెంటనే అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైచికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి సిఫారసు చేయగా మార్గంలోనే ఆయన మృతి చెందినట్లు తెలిసింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నారు.

## క్రేన్ ఢీకొని వృద్ధురాలి మృతి

**కంది, నవంబరు 4, ప్రభాతవార్త:** క్రేన్ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కందిలోని ఆర్‌టిఏ కార్యాలయం వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై మధుసూదన్‌రెడ్డి కథనం ప్రకారం...కందిలోని లక్ష్మీనగర్‌కు చెందిన ఎగువే కస్తూరి బాయి(70)ని క్రేన్(టిఎస్08 ఎఫ్‌సి 8308) ఢీకొట్టడంతో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. ఈమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గోతిలో పూడ్చేసిన మద్యం బాటిళ్లు



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను గోతిలో పూడుస్తున్న ఎస్ఐ

**సిర్గాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త:** నెల రోజుల క్రితం స్వాధీనం చేసుకున్న అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను మంగళవారం గోతిలో పేద్చేసినట్లు ఎస్ఐ మహేష్ పేర్కొన్నారు. ఎక్సైజ్ పోలీసుల సమక్షంలో జేసిబి సహాయంతో గోతిని తీసి మద్యం బాటిళ్లను గోతిలో పూడ్చేసినట్లు ఎస్ఐ వివరించారు.

### మద్యం తాగి వాహనాలు నడిపిన
## 9 మందికి రూ.91,500 జరిమానా

**-ఒకరికి ఐదు రోజులు, ఇద్దరికి మూడు రోజుల జైలుశిక్ష**

**గజ్వేల్ టౌన్, నవంబరు 4 (ప్రభాతవార్త):** మద్యం తాగి వాహనాలు నడిపిన 9 మందికి రూ.91,500 జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన వాహనాల తనిఖీలో మద్యం తాగి 9 మంది పట్టుబడగా వారిని మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ఎదుట హాజరుపరచగా విచారణ జరిపి రూ.91,500 జరిమానా విధించారని తెలిపారు. రాయపోల్ మండలం వడ్డేపల్లికి చెందిన చింతకింది స్వామికి ఐదు రోజులు, నల్లగొండ జిల్లా రేగులగడ్డ గ్రామానికి చెందిన కావూరి వినయ్, జగదేవ్‌పూర్ మండలం తీగుల్‌నర్సాపూర్ గ్రామానికి చెందిన మాసపాక ఆంజనేయులుకు మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**టేక్మాల్, నవంబరు 4, ప్రభాతవార్త:** కాటన్ కాపాస్‌అప్‌పై రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. మంగళవారం టేక్మాల్ రైతువేదికలో పెద్దశంకరంపేట్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులకు కాటన్ కాపాస్ అప్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకరంపేట్ డివిజన్ పరిధిలో మొత్తం 21193 మంది రైతులు 34903 ఎకరాలలో పత్తి పంట సాగుచేశారని, ప్రతి గ్రామంలో రైతులకి వ్యవసాయ అధికారులు కాటన్ కపాస్ అప్ గురించి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని రైతులు ఎవరూ దళారులకి అమ్మి మోసపోకుండా ఈ కపాస్ అప్‌లో స్లాట్ బుక్ చేసుకొని జిన్నింగ్ మిల్‌కు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలను మానిటరింగ్ చేసేందుకు తేదీలా వారీగా లోకల్ కమిటీలను నియమించి ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు. అదే విధంగా లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు. సీసీఏ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ జాతీయ ఆహార భద్రత పథకం కింద జొన్న విత్తనాలని 100 రాయితీపై రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్ ఇంచార్జి రాం ప్రసాద్, తహసీల్దార్ తులసిరాం, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు



పాపన్నపేటలో పర్యటిస్తున్న విద్యుత్ ఎస్ఈ నారాయణ నాయక్

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

**పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని విద్యుత్ ఎస్ఈ నారాయణనాయక్ అన్నారు. విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం పాపన్నపేటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యల గురించి ఆరా తీశారు. గ్రామంలో ఉన్న నియంత్రికలను పరిశీలించారు. వాటి వద్ద పిచ్చి మొక్కలను సిబ్బందితో తొలగింపజేశారు. తీగలు వదులు ఉన్న చోట్ల అవసరమైన మరమ్మతులు చేయాలని సూచించారు. సమస్యలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు.ఎస్ఏఓ మార్తయ్య, ఏడీఈ మోహన్ బాబు, ఏఈ నర్సింలు, సబ్ ఇంజనీర్ సాయికుమార్, సిబ్బంది సమీర్, అస్లాం, రవి, తదితరులున్నారు.

**వార్త ప్రభావం**

## చందాపూర్ రేర్ సిల్స్ పరిశ్రమను సందర్శించిన డిఎల్‌పిఓ

**హత్నూర, నవంబర్ 4, ప్రభాతవార్త :** వార్త దినపత్రికలో సోమవారం వచ్చిన "అనుమతులు లేకుండానే పరిశ్రమ నిర్మాణం పనులు చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు" శీర్షికకు జిల్లా అధికారులు స్పందించారు. మంగళవారం సంగారెడ్డి డిఎల్‌పిఓ అనిత చందాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రేవ్ సీల్స్ పరిశ్రమలో జరుగుతున్న పనులను పరిశీలించారు. నిర్మాణాలు చేపట్టడానికి ఎలాంటి దరఖాస్తులు ఇచ్చారు తదితర విషయాలను పరిశ్రమ ప్రతినిధితో మాట్లాడి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు రానందున, అనుమతులు వచ్చిన అనంతరమే పనులు చేపట్టాలని డీఎల్పిఓ, పరిశ్రమ ప్రతినిధులకు వివరించారు. ఆమె వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి రిజ్వాన్ ఉన్నారు.



రేర్ సిల్స్ పరిశ్రమను సందర్శించిన డిఎల్‌పిఓ అనిత

# కుయ్‌కుయ్ కూత వింటే రోగులకు కొండంత భరోసా..

*** ప్రాణాలకు రక్షకులైన 108 సిబ్బంది * రోడ్డు పైనే క్షతగాత్రులకు జీవం * ప్రతిక్షణం.. ప్రజలకు చేరువగా..**

**టేక్మాల్, నవంబరు 4, ప్రభాతవార్త** ప్రమాదాలు జరిగిన, పురిటినొప్పులతో బాధపడుతున్న ఆపత్కాలంలో ఆదుకునే ఆపద్బాంధవుల్లా ఒక్క 108 కాల్‌తోనే ఇదిగో మేమున్నాం అంటూ బంధువుల వారి వద్దకు చేరి సేవలందిస్తూ మరిన్ని సేవల కోసం సమీపంలోని ఆసుపత్రులకు తీసుకెళ్లి చేరుస్తున్న 108 సిబ్బంది సేవలపై ప్రత్యేక కథనం ఇది. ఈ కాలంలో వైద్యులతో సమానంగా విలువైన సేవలు అందిస్తు అత్యవసర పరిస్థితుల్లో ఎప్పుడూ ముందుండేది 108 అంబులెన్స్ సిబ్బంది. రోజూ వందల కిలోమీటర్లు తిరుగుతూ, పగలు రాత్రి తేడా లేకుండా స్పందిస్తూ, ప్రాణాలను కాపాడుతూ ఉండటం ఈ సేవలను ప్రజలు కేవలం ఉద్యోగంగా కాకుండా ఒక దైవకార్యంగా చూస్తున్నారు. గర్భిణీ స్త్రీలు సురక్షితంగా బిడ్డలకు జన్మనివ్వడమే కాదు, రోడ్డు ప్రమాదాల్లో రక్తస్రావం ఆపడం, గుండెపోటు బాధితులకు తక్షణ చికిత్స అందించడం వంటివి ఈ 108 వాహనంలోనే జరుగుతున్నాయి. కష్టసమయంలో వారి ఆత్మవిశ్వాసమే రోగికి కొత్త ఆశనిస్తుంది. అందుకే 108 సేవకులను చూస్తే ప్రజలు రెండు చేతులు జోడించి నమస్కారం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో ఎవరైనా జాతీయ రహదారిపై ఎవరైనా ప్రమాదానికి గురైతే, గర్భిణీలకు అర్ధరాత్రి నొప్పులు వస్తే, రక్తస్రావం వల్ల పరిస్థితి విషమమైతే. ప్రజలు తొలుత గుర్తు చేసుకునేది 108 నంబర్నే. ఒక కాల్ చేసిన వెంటనే బవళ్లు పరుగులు తీస్తూ ప్రాణాలను కాపాడుతున్నారు.





**ప్రాణదాతలుగా 108 సిబ్బంది**

అర్ధరాత్రి సమయంలో గర్భిణీకి నొప్పులు రావడంతో గ్రామస్థులు 108 వాహనానికి చేశారు. టేక్మాల్ ఈ ఎంటీ ఆశయ్య, పైలట్ శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ నెలలో సుమారు 130 కేసులు తీసుకెళ్తాం. మహిళలను ఆసుపత్రికి తరలించడం కానీ మార్గమధ్యలో నొప్పులు పెరగడంతో వారి పరిస్థితి అత్యవసరంగా మారింది. అలస్యం చేస్తే తల్లిబిడ్డ ప్రాణాలు పోతాయని వారికి అర్థమై ఇటీవల వారు వాహనాన్ని పక్కన అంబులెన్‌లోనే డెలివరీ చేశారు. ఆ తరువాత తల్లిశిశువును సురక్షితంగా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఇద్దరు క్షేమంగా ఉన్నారని చెప్పడంతో ఆ కుటుంబం మాకే కాదు, మా బిడ్డకే కొత్త జీవితం ఇచ్చారంటూ కృతజ్ఞతలు తెలిపారు.

**సేవలోనే అసలైన తృప్తి: పియం జాన్‌సాహేద్**

ఉమ్మడి మెదక్ జిల్లా 108 ప్రాజెక్ట్ మేనేజర్ జాన్ సాహేద్, పియంఈ రవికుమార్‌లు మాట్లాడుతూ పండుగలు, ఉత్సవాలు ఏదైనా మాకు సాధారణ రోజులుగానే భావిస్తాం. ప్రమాదాలు జరిగాయని మాకు సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని వారిని కాపాడడమే పనిగా భవిస్తాం. ఉమ్మడి వ్యాప్తంగా నిర్విరామంగా పనిచేసి ప్రాణ నష్టం జరగకుండా ప్రయత్నం చేస్తాం. ఈసేవలో అసలైన సంతృప్తి ఉందన్నారు.

## 290 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**జహీరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** పేదలకు అందించాల్సిన 295 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు రూరల్‌ఎస్ఐ ఎం.కాశీనాథ్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... మంగళవారం ఉదయం మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కలో ఉన్న బసవేశ్వర చౌక్ వద్ద లారీలో (జిజె 27టిజి 0019)లో అక్రమంగా రవాణా చేస్తున్న 9 లక్షల 44వేల 640 రూపాయల విలువ గల 295 క్వింటాళ్ల రేషన్‌బియ్యంను స్వాధీనం చేసుకున్నామన్నారు. గుజరాత్ రాష్ట్రం అహ్మద్‌నగర్ జిల్లా రోజక గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ ఖైవరియా అబ్దుల్ బాయ్ (58), అదే రాష్ట్రం, అదే జిల్లా దాన్‌దుక గ్రామానికి చెందిన గోగారి ఇస్మాయిల్ (45)లు హైదరాబాద్ నుంచి వినియోగదారుల నుంచి తక్కువ దరకు బియ్యం కొనుగోలు చేసి గుజరాత్ రాష్ట్రానికి తరలిస్తుండగా రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యంను, లారీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.



అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

## రియల్ ఎస్టేట్ అసోసియేట్స్‌కు హెల్త్ కార్డులు ఇవ్వాలి

**తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నేతలు**

**ముషీరాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ అందరికీ తక్షణమే హెల్త్‌కార్డులు మంజూరుచేయాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నరసయ్యలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 18న రాష్ట్ర ప్రభుత్వానికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందచేస్తున్నామని తెలిపారు. హెచ్ఎండిఏ, డిటిసిపీ బిల్డింగుల కోసం దరఖాస్తు చేసుకున్న 100 రోజుల్లో అనుమతి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపారం స్తబ్దుగా ఉన్నందున చాలామంది ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, వారందరినీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ చివరినాటికి రాష్ట్రంలోని అన్ని జిల్లా కమిటీల సమా వేశాలను నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను డిసెంబర్ 20నాటికి పూర్తిచేసి విడుదల చేయాలని మరో తీర్మానంలో పేర్కొన్నారు. ఈసమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రమేష్, రాష్ట్రకార్యదర్శి లక్ష్మణ్‌రావు, మంచి ర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ రీత్నారెడ్డి, వివిధ జిల్లాల నాయకులు మహ్మద్, చంద్రారెడ్డి, రాజేష్, భూపాల్‌రెడ్డి, అడపల్లి కృష్ణారావు, పునరెడ్డి, జైపాల్‌రెడ్డి, కాకునూరి సుధాకర్, సోమయ్య, శేఖర్‌గౌడ్, అబ్దుల్ అలిమ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**

**ముషీరాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి. సాయిబాబా డిమాండ్‌చేశారు. మంగళవారం జిల్లాకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నిత్యం రోడ్డు ప్రమాదాల బారినపడి అమాయక ప్రజలు మరణించటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, ప్రజలకు మేలు చేయాలని చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ కార్యక్రమం కొంతమంది పోలీస్ అధికారుల పాలిట కల్పవృక్షంగా మారింది తప్ప, రోడ్డు ప్రమాదాలను ఏమాత్రం అదుపుచేయటం లేదనటానికి నిన్న జరిగిన తాండూరు బస్సు ప్రమాద ఘటనే ఉదాహరణ అన్నారు. తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ వెహికల్ ఫిట్నెస్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తూ ఉంటే ఈ ప్రమాదాలను అరికట్టవచ్చునని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, అవినీతిలో మునిగిపోయిన ఆర్‌టిఏ రంగాన్ని చక్కదిద్ది, అన్ని వాహన పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని, ఇకపై ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, దక వినోద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీకర్‌సెక్షన్ కాలనీలకు మంచినీటిని సరఫరా చేయాలని ఎండికి వినతి

**నార్సింగి, నవంబర్ 4 ప్రభాతవార్త :**
బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ ఒకటో వార్డులో ఉన్న వీకర్ సెక్షన్ కాలనీలకు మంచినీటిని సరఫరా చేయాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ మంగళవారం జలమండలి ఎండి అశోక్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒకటో వార్డులో ఉన్న వెంకటేశ్వర కాలనీ, విద్యానగర్ ఫేజ్-2, దత్తాత్రేయనగర్ కాలనీలు ఏర్పడి రెండు దశాబ్దాలు అవుతున్నా నేటికీ మంచినీటి కనెక్షన్ ఇవ్వలేదన్నారు. అన్ని కాలనీలతో సమానంగా వీకర్ సెక్షన్ కాలనీల ప్రజలు ఆస్తిపన్ను చెల్లిస్తున్నా అధికారులు ఎందుకు మంచినీటి సరఫరా చేయడంలో వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. అనేకమార్లు జలమండలి అధికారులను కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరినా ఎవరూ స్పందించడంలేదని, చివరిగా ఎండిని కలిసి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఎండి అశోక్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, వీలైనంత త్వరగా మంచినీటిని సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారని చంద్రశేఖర్ వివరించారు. ఎండికి వినతిపత్రం అందజేసిన వారిలో శివసాయినగర్ కాలనీ ప్రతినిధులు రమణారెడ్డి, సురేందర్ ఉన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**-సిఐ భాస్కర్**

**చార్మినార్,నవంబరు 4 ప్రభాతవార్త :**
యువత మాదకద్రవ్య అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచి క్రమ శిక్షణతో చదువుకుంటే తప్పకుండ ఉన్నతరంగాలలో రాణిస్తారని కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జె.భాస్కర్ అన్నారు. కామాటిపుర పోలీస్ స్టేషన్, రాయల్ పారా మెడికల్ ఒకేషనల్ కళాశాల సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు ఆరోగ్యంపై చెడుప్రభావాన్ని చూపుతాయని, విచక్షణాన్ని కోల్పోయి నేరాలు చేసే అవకాశాలు ఉంటాయని తెలిపారు. యువత దేశానికి వెన్నెముకలాంటి వారని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన తెలియజేశారు. రాయల్ పారా మెడికల్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులకు ఈసందర్భంగా డ్రగ్స్‌పై అవేర్‌నెస్ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కామాటిపుర పోలీస్‌స్టేషన్ డిఐ లెనిన్, కళాశాల డైరెక్టర్ న్యాయవాది మహ్మద్ సాజిద్ అలీ, వైస్ ప్రిన్సిపాల్ గులాం ముస్తాబాతోపాటు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## జాతీయ ఫుట్‌బాల్ సెన్సేషన్స్‌కు విద్యార్థి యాసర్‌ఖాన్

**చార్మినార్,నవంబరు 4 ప్రభాతవార్త:**
హైదరాబాద్ పాతబస్తీ జహానుమాలోని సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్ హైస్కూల్ తొమ్మిదివ తరగతి విద్యార్థి మహ్మద్ యాసర్‌ఖాన్ జాతీయ యువ ఫుట్‌బాల్ సెన్సేషన్స్‌కు ఎంపిక అయ్యారు. జహానుమా ప్రాంతానికి చెందిన తొమ్మిదివ తరగతి విద్యార్థి యాసర్‌ఖాన్‌ను ఏఐఎఫ్ఎఫ్, ఎఫ్ఐఎఫ్ఏ టాలెంట్ అకాడమీ జాతీయ యువ ఫుట్‌బాల్ సెన్సేషన్స్‌కు ఎంపిక చేశాయి. కాగా సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ శౌర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆరోగ్యం పసల, పిఇటీలు పాపిరెడ్డి, వినయ్‌రెడ్డి, పిఇటీ విభాగం కలిసి విద్యార్థి యాసర్‌ఖాన్‌ను అభినందించారు. జాతీయ యువ ఫుట్‌బాల్ సెన్సేషన్స్‌కు ఎంపికైన 21 మందిలో పాతబస్తీకి చెందిన యాసర్‌ఖాన్ ఉన్నారు.

## డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

**పేట్ బషీరాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త**
ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌తో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, పేట్ బషీరాబాద్ ఏసిపి ఆధ్వర్యంలో మంగళవారం టీఎన్ఆర్ మాల్, రాయ్ చాందిని మాల్‌లో పోలీసులు విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఈ మాల్ వద్ద ఉన్నటువంటి సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు సరిగ్గా నిర్వహించడంలో విఫలం అవడం జరిగింది. అక్కడగల సెక్యూరిటీ సిబ్బందికి ఏసీపీ పేట్ బషీరాబాద్ తనిఖీలు నిర్వహించడంలో తగు సూచనలు చేయడం జరిగింది.

## డివైడర్‌కు ఢీకొన్న కారు

**-వృద్ధ దంపతులకు గాయాలు**

**కంటోన్మెంట్,నవంబర్ 4 ప్రభాతవార్త:**
ఓ కారు అదుపు తప్పి డివైడర్‌కు ఢీకొన్న సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లో నివాసం ఉంటున్న మారుతీ, జయలక్ష్మి అనే వృద్ధ దంపతులు వైద్య పరీక్షలు నిమిత్తం మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లేందుకు కారులో సికింద్రాబాద్ వైపు వెళ్తున్నారు. కారు నడుపుతున్న వృద్ధుడు మారుతీకి ఒక్కసారిగా చెక్కర్ వచ్చి కండ్లు తిరగడంతో బ్రేక్ వేయబోయి ఎక్స్‌లేటర్‌ను నొక్కడంతో కారు ఢివైడర్ కు ఢీ కొట్టింది. దీంతో స్వల్పగాయాలతో వృద్ధ దంపతులు బయటపడ్డారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు డివైడర్‌కు ఢీ కొట్టిన కారును పక్కకుతోసి వారిని ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# పేదలకు సన్నబియ్యాన్ని పారదర్శకంగా సరఫరా చేయాలి

**-తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,**
**-పట్టణంలోని చౌకధరల దుకాణాలను పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు**
**-నిర్వాహకులకు నోటీసులు ఇచ్చిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్**

**నర్సాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్క పేదవాడికి నాణ్యమైన సన్నరకం ఉచితబియ్యాన్ని పారదర్శకంగా సక్రమంగా పంపిణీ చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యురాలు భూక్యా జ్యోతితోపాటు సభ్యులు నర్సాపూర్ పట్టణంలో సరసమైన చౌకధరల దుకాణాలను వారు పరిశీలించారు. అనంతరం, నర్సాపూర్ పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ గోదామ్‌ను, రెడ్డిపల్లిగ్రామంలో అంగన్‌వాడీకేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగాలేదని నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి సంజాయిషి ఇవ్వాలని డిఈఓ రాధకిషన్‌ను ఆదేశించారు. రేషన్ దుకాణాల్లో భద్రత, నాణ్యత, ప్రారంభనిల్వలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను వారు పరిశీలించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద, రేషన్‌డీలర్లకు న్యాయం జరిగేలా చూడాలని. ఈమేరకు ఎంఎల్ఎస్ పాయింట్లో డీలర్లకు రేషన్ బియ్యాన్ని బ్యాగుల లెక్కింపు ఆధారంగా కాకుండా కచ్చితమైన బరువు ఆధారంగా పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతిపేదోడి కడుపు నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుందని దాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సక్రమంగా సరఫరా చేయాలన్నారు. బియ్యం పంపిణీ విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు వివరించారు. ప్రతిపేదోడికి రేషన్‌బియ్యం సరఫరా రేషన్ కార్డుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతి రేషన్ షాప్‌లో వస్తువుల నిల్వ, పంపిణీ, నమోదు పద్ధతులు, కార్డుదారులకు సరైన విధంగా సరుకులు అందిస్తున్నారా అన్న అంశాలను పరిశీలించారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో రేషన్ బియ్యం, డీలర్ల ప్రవర్తన, లబ్దిదారులకు పంపిణీ చట్టబద్ధత అంశాల్లో తనిఖీలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం, అభివృద్ధి సేవలు, నాణ్యతాప్రమాణాలు పరిశీలించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్నభోజన కార్యక్రమం, విద్యావసతులు, పిల్లలహాజరు, ఏర్పాటు, నిర్వహణను తనిఖీచేసి ప్రత్యక్షంగా అధికారులకు సూచనలు చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థ పారదర్శకంగా నడిపించి లబ్దిదారులకు పూర్తిగా వర్తింపజేయాలన్నారు. పిల్లలకు మధ్యాహ్నభోజనం సక్రమంగా, నాణ్యతతో అందించాలని, జిల్లా అధికారులతో పాటు సంబంధితశాఖల సమన్వయం ఉండేలా చూడాలని సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులవెంట డిఈఓ రాధాకిషన్, బిడబ్ల్యుఓ హేమభార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీనివాస్, రేషన్‌డీలర్లు తదితరులు ఉన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డితోపాటు ఫుడ్ కమిషన్ సభ్యులు

# రారండోయ్ రామునిబండ జాతరకు

**-రెండురోజుల పాటు జాతర ఉత్సవాలు**
**-విద్యుత్ దీపాలతో ఆలయం ముస్తాబు**


విద్యుత్ దీపాల అలంకరణలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం

**జగదేవ్‌పూర్, నవంబరు 4, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో పచ్చని పంటపొలాలు, చుట్టూ పచ్చనిచెట్ల మధ్య పెద్ద రాతి పరుపుబండపై వెలసిన శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయ ఉత్సవాలు కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని రెండురోజుల పాటు పెద్ద ఎత్తున జాతర జరగనుండడంతో ఆలయ పాలకమండలి, గ్రామపంచాయతీ పెద్దలు ఆలయాన్ని వివిధరంగులతో, విద్యుత్‌దీపాలతో ఉత్సవాలకు ముస్తాబు చేశారు. శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకోవడానికి కార్తీకపౌర్ణమి రోజును ప్రత్యేక దినంగా భావించి పెద్దసంఖ్యలో సిద్దిపేట జిల్లా నుండే కాకుండా యాదాద్రి, భువనగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు ఉత్సవాలకు హాజరవుతారు.

**ఆలయ ప్రత్యేకత...**
ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం ఇది. పూర్వకాలంలో సీతారాములు అరణ్యవాసంలో ఉన్నప్పుడు ఈప్రాంతంలో నడయాడారని, ఆ బండపై సీతాదేవి దాహాన్ని తీర్చమని కోరగా శ్రీరాముడు బండపై బావిని ఏర్పాటుచేసి సీతాదేవి దాహాన్నితీర్చారని నానుడి. ఆ రోజు నుండి ఇప్పటివరకు ఆ రాతిగుండంలో ఎంతటి కరువు కాటకాలు సంభవించినా నీరు ఉండేదని చెబుతున్నారు.

**గుండం ప్రత్యేకత...**
వివిధప్రాంతాల ప్రజలకు చర్మవ్యాధులు సోకితే, శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ముందు ఉన్న గుండంలోని నీటితో స్నానాన్ని ఆచరిస్తే దురద, చర్మ సంబంధ వ్యాధులు ఇట్టే నయమవుతాయని ఇక్కడి ప్రజల నమ్మకం. ప్రస్తుత రోజుల్లో కూడా చుట్టూ ఉన్న ప్రాంతాల ప్రజలు ఎవరికైనా చర్మ వ్యాధులు సోకినచో రామునిబండ ఆలయాన్ని దర్శించి గుండంలో స్నానాలు ఆచరిస్తారు. పూర్వ కాలంలో వివిధప్రాంతాల నుండి ప్రజలు ఎడ్ల బండ్లతో ఊరేగింపుగా ఊర్లకు ఊర్లు రాముని బండకు చేరుకొని అక్కడే రెండురోజులపాటు బస చేసి వివిధ రకాల పిండివంటలను చేసుకొని శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ పచ్చనిచెట్ల మధ్య సహపంక్తి భోజనాలు నిర్వహించేవారని నానుడి. ఇంతటి మహిమగల శ్రీసీతారామచంద్రస్వామి రామునిబండ జాతర నేటి నుండి రెండు రోజుల పాటు ఘనంగా జరుగుతాయని జంగంరెడ్డిపల్లి మాజీసర్పంచ్ దుబ్బాక కుమార్ తెలిపారు. భక్తులకు జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**జాతర ఉత్సవాల వివరాలు...**
జాతర ఉత్సవాల్లో భాగంగా ఈనెల 5వ తేదీ బుధవారం ఉదయం 5గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకం, అలంకరణ, నైవేద్యం, తదనంతరం అర్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు, విశేషపూజలు జరుగుతాయన్నారు. 6వతేదీ గురువారం ఉదయం 5గంటలకు అభిషేకం, అలంకరణ, ఉదయం 7గంటలకు సుదర్శనహోమం, నైవేద్యం, తీర్థప్రసాద వినియోగం, ఉత్సవసమాప్తి ఉంటుందన్నారు.

# యువతలో దేశభక్తి నింపటమే యూనిటీ మార్చ్ లక్ష్యం

**-సర్దార్ 150 ఏక్తా మార్చ్ గోడప్రతులను ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్**

**ముషీరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:**
యువతలో దేశ భక్తి నింపటమే యూనిటీ మార్చ్ ప్రధాన లక్ష్యమని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. మంగళవారం కవాడిగూడ సీజీవో టవర్స్‌లోని పీఐబీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన సర్దార్ 150 ఏక్తామార్చ్ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, ఆయన గౌరవార్థం నిర్వహిస్తున్న యూనిటీమార్చ్‌లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా యువతలో చైతన్యం నింపి, దేశభక్తి ఇనుమడింప చేయటానికి అక్టోబరు 31నుంచి నవంబరు 25వరకు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి పాదయాత్రలో యువత చురుకుగా పాల్గొనాలని కోరారు. దేశ సమైక్యత, స్వదేశీ నినాదంతో మాదక ద్రవ్యాలు లేని భారత్‌వంటి ఆదర్శాలను యువత నిలబెట్టాలని, 2047నాటికి వికసిత్‌భారత్ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు దోహదపడాలని అన్నారు. సర్దార్ పటేల్‌కు తెలంగాణతో ప్రత్యేక అనుబంధం ఉందని, హైదరాబాద్‌ను భారత్‌లో విలీనం చేయటంలో సర్దార్‌పటేల్ ఎనలేని కృషి చేశారని, లేదంటే నేటికీ తెలంగాణ ఇస్లాం రాజ్యంగానో లేదా పాకిస్తాన్ లోనో కలిసిపోయి ఉండేదని అన్నారు. సర్దార్ పటేల్ ఆశయమైన సమైక్యభారత్‌ను ముందుకు తీసుకువెళ్లటం మనందరి సమష్టి కర్తవ్యమని పేర్కొ న్నారు. సమావేశంలో యూనిటీ మార్చ్ కన్వీనర్ మాధవి కొల్లి, సామల పవన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ జిల్లా యువజన అధికారి సైదా నాయక్, మై భారత్ హైదరాబాద్ జిల్లా యువజన అధికారి ఖుష్బూగుప్తా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్

# కారం తయారీ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐ


అపరిశుభ్రంగా తయారుచేస్తున్న కారం తయారీకేంద్రాన్ని తనిఖీచేస్తున్న ఎస్ఐ వినయ్‌కుమార్

**జహీరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:**
అగ్నిప్రమాదరహిత చర్యలు చేపట్టకుండా, శుభ్రత పాటించకుండా, పాడైన ఆహారపదార్థాలను ఉపయోగిస్తూ, కల్తీ చేస్తూ, పిండి వంటలను తయారు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ కె.వినయ్‌కుమార్ పేర్కొన్నారు.

ఎస్ఐ కథనం ప్రకారం... పట్టణ పరిధిలో కారం తయారు చేసే స్థావరంపై దాడి చేసి వారి వద్ద నుంచి కారం పదార్థాలను, కారం తయారీకి వినియోగించే ముడిసరుకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అక్రమంగా తినుబండాలను తయారు చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు మంగళవారం ఎస్ఐలు వినయ్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, కె.సంగమేశ్వర్ తమసిబ్బందితో పట్టణంలోని ప్రగతినగర్ కాలనీలోని పరస్ కారం తయారీ కేంద్రాన్ని, హమాలీ కాలనీలోని అభినయశ్రీ స్పెషల్ కారం తయారీ కేంద్రాలను పరిశీలించగా.. కేంద్రాలలో అగ్నిప్రమాదరహిత చర్యలు తీసుకోనట్లు గుర్తించామన్నారు. ప్రజలు ఆహార పదార్థాలను వినియోగిస్తే అనారోగ్యాలకు గురయ్యేలా పిండి పదార్థాలను తయారుచేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆయా కేంద్రాల నిర్వాహకులు పరాస్ నాథ్, తదితరులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.వినయ్‌కుమార్ వివరించారు.


రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న రైతులు

## ఆయిల్‌పామ్ సాగుకు రైతులు మొగ్గు చూపాలి

**ములుగు, నవంబరు 4 (ప్రభాతవార్త):** అధిక లాభాలను అందిం సాగుకు రైతులు మొగ్గు చూపాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. మంగళవారం ములుగు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు ఆయిల్‌ఫామ్ సాగు చేయా లని, అందులో అంతర పంటగా వక్క, కోకో, పసుపు మరియు అల్లం పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోకుండా స్థిరమైన ఆదాయాన్ని పొందే పంటలవైపు రైతాంగం వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సువర్ణ, ములుగు ఏడిఏ అనిల్‌కుమార్, ఉద్యాన శాఖ అధికారి సౌమ్య, వ్యవసాయ విస్తరణాధికారి పృధ్వీ, ఆయిల్‌ఫెడ్ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## హరీష్‌రావును కలిసిన బిఆర్ఎస్ నాయకులు


హరీష్‌రావుతో మర్కుక్ మండల బిఆర్ఎస్ నేతలు

**మర్కుక్, నవంబరు 4 (ప్రభాతవార్త):** మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల మృతి చెందగా మంగళవారం మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్‌రావును కలిసి పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, కరుణాకర్, మల్లేష్, రాంరెడ్డి, వెంకట్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## దుబ్బాక ఎమ్మెల్యేకు ఆహ్వానం

**మర్కుక్, నవంబరు 4 (ప్రభాతవార్త):** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని మంగళవారం మర్కుక్ మండల మాజీ ఎంపిపి తండ పాండుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన గృహప్రవేశ ఆహ్వాన పత్రికను అందజేశారు. వారివెంట మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, కుమ్మరి కరుణాకర్‌లు ఉన్నారు.

## రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దు

**-రైతు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**

**వర్గల్, నవంబరు 4 (ప్రభాతవార్త):** రైతులు అధైర్యపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని రైతు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం తునికి ఖాల్సా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన వ్యవసాయ ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులలో వ్యవసాయం, పనిముట్లు, సేంద్రీయ విత్తనాలు, సేంద్రీయ ఎరువులు, కేంద్రీయ ఎరువులు తదితరాలపై అవగాహన కల్పించడం ఆకర్షించిందన్నారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, రైతులంతా తమ పంటలను గిట్టుబాటు ధరలకు అమ్ముకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వెళ్తున్నాయన్నారు. ఎద్దులు, నాగలి, ట్రాక్టర్, చేదబావి, గుడిసె, మంచే, నిచ్చెన, కొడవలి, గడ్డపార, పార, తదితర పాత కొత్త వ్యవసాయ పరికరాలు, పనిముట్లు, ఉపకరణాలు, విత్తనాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.


వ్యవసాయ ప్రదర్శనను తిలకిస్తున్న కోదండరెడ్డి

## విజయనగర్ కామర్స్ విద్యార్థికి రెజ్లింగ్ రజత పతకం

**నాంపల్లి, నవంబరు 4 , ప్రభాతవార్త:**
ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని ఇంటర్ కళాశాలలకు నిర్వహించిన రెజ్లింగ్‌టోర్నీలో విజయనగర్ కాలనీ కామర్స్ కళాశాల డిగ్రీ విద్యార్థి పి.రోహన్ అద్భుత ఆటను ప్రదర్శించి తన సత్తాచాటుకున్నాడు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నిర్వహించిన ఈటోర్నీలో రోహన్ 55 కిలోల బరువు విభాగం రెజ్లింగ్ పోటీల్లో రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి.రమణమూర్తి రోహన్‌ను ఎంతగానో అభినందించారు. మున్ముందు మరింత మెరుగైన ఆటతీరుతో మరెన్నో విజయాలు, పత కాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా కళాశాల అధ్యా పకులు, విద్యార్థులు, రోహన్‌ను అభినందనలతో ముంచెత్తారు.

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD.
AT: HYDERABAD
O.S. 1162 OF 2025
BETWEEN:
Smt. Rasamalla Amruthamma & Others .... Plaintiffs
AND
The Tahsildar Shaikpet Mandal & Others .... Defendants
To,
All Concerned, ...Defendant No.3
Sirs/Madam,
Please take notice that the plaintiffs filed above OS.1162 of 2025 against the defendants, for declaration of Legal heirs of Late. Rasamalla Shekaiah in respect of suit schedule A & B Properties as bellow mentioned. The above suit is posted to 14-11-2025 at 10.30 A.M. before the above court and the above case is posted for your notice. If any person or persons have any objection, they may appear on the said date and time, otherwise the matter will be decided in your absence.
SCHEDULE OF "A" PROPERTY
All that piece and parcel of H.No.8-2-293/82/B/81, on Plot No. 81, admeasuring 64.25sq.yards, in Sy.No.403/4, situated at Gayathri Hills, Jubilee Hills, (Previously Shaikpet Village, Golconda Mandal) Hyderabad District, T.G. and bounded by: North: 30'0 Wide Road, South: H.No.8-2-293/82/B/81/Part, East: : Plot No.80, West: :Plot No.82
SCHEDULE OF "B" PROPERTY
All that piece and parcel of Open Plot No. D-30 in Survey No. 486/P, & 487/P, Admeasuring 216.66 Sq. Yrds., situated at Ward No.6, Block No.3 Raghavendra Nagar colony, Under Sadashivpet Town and Mandal & Municipality, Sanga Reddy District T.G. and bounded by: North: Land of Others, South: Plot No.29 of D Block, East: 40-0" Wide Road, West: Plot No.15 & 16 of E Block
(BY ORDER OF COURT)
Sd/- R. RAJANIKANTH (TS/3172/2018)
N. PRAVEEN, Advocates
Office: H.No.5-103/36, Indiramma Colony, Manchirevula (V), Gandipet (M), R.R. Dist, TG-500089, Cell No. 9059484907



సిడిపిఓతో మాట్లాడుతున్న అఖిల పక్ష నాయకులు

## అంగన్‌వాడీ కోడిగుడ్ల కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్**

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలకు కుళ్లిపోయిన కోడిగుడ్లను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం అంగన్‌వాడీ సెంటర్‌లో కోడిగుడ్ల కాంట్రాక్టర్ కుళ్లిపోయిన కోడిగుడ్లు పంపిణీచేస్తూ నవజాత శిశువులను, బాలింతలను, గర్భిణీలకు సరైన పౌష్టికాహారం అందజేయక ఇబ్బందులపాలుచేస్తున్నట్లు బాధితుల ద్వారా తెలుసుకున్నామని, ఈ విషయంలో అంగన్‌వాడీ కేంద్రాలకు కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తులపై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని కోరుతూ హుస్నాబాద్ మాతశిశు సంక్షేమశాఖ అధికారి జయప్రద(సిడిపిఓ)కు అఖిలపక్ష నాయకులతో కలిసి విజ్ఞప్తిచేశారు. కుళ్లిన, నాసిరకం ఆహారంతో చిన్న పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు సిడిపిఓని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అనంతస్వామి, బిఎస్‌పి నాయకులు ఎలగందుల శంకర్, బాధితులు పోలోజు రాజేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి : ఎస్ఐ




మాట్లాడుతున్న ఎస్ఐ చాతరాజు ప్రశాంత్

**అక్కన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని ఎస్ఐ చాతరాజు ప్రశాంత్ అన్నారు. మంగళవారం అక్కన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాల గురించి షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా 8712667434 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, ప్రేమ,పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, హుస్నాబాద్ షీ టీమ్ బృధంతో ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## హరీష్‌రావును పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



హరీష్‌రావును పరామర్శిస్తున్న నాయకులు

**చిన్నకోడూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిన్నకోడూరు, మెట్టుపల్లి గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మంగళవారం హైదరాబాదులోని కోకపేటలో హరీష్‌రావు స్వగృహంలో కలిసి పరామర్శించారు. పరామర్శించినవారిలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాసు, మాజీ సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, కీసరి పాపయ్య కొత్త శంకర్ బొసె ప్రభాకర్ చంద్రం, మాల సంక్షేమ సంఘం సభ్యులు మల్లేశం, రవి, కడారి కనకయ్య, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్ మాలతిని సన్మానిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

**చిన్నశంకరంపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ మాలతిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కిష్టయ్య, సిద్దిరాములు, శ్రీమన్నారయణ, శివకుమార్, బాలరాజు, కృష్ణ, వనం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ

**పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త:** డిసెంబరు 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సీఐటీయూ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ అన్నారు.మంగళవారం పాపన్నపేటలో ఆశాకార్యకర్తలతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం కార్మికులకు పని భారం పెంచుతూ వారి శ్రమను దోచుకుంటుందన్నారు.ఉద్యోగ భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. పెద్దఎత్తున తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలి కోరారు. సీఐటీయూ మండల నాయకుడు అశోక్, ఆశా యూనియన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## చేర్యాల మున్సిపల్‌లో నీటి ఎద్దటి

**చేర్యాల, నవంబరు 4, ప్రభాతవార్త :**

చేర్యాల మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో 25 రోజులుగా నీళ్ల రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాల మహానాడు బుట్టి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో నీళ్ల రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటు న్నారని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు పట్టించుకుని నీటి ఎద్దటిని తీర్చాలని ఆయన కోరారు.

# రైతులు, మిల్లర్లకు ఇబ్బందులు రాకుండా చూసుకుంటాం

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**




మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలోని రైతులతోపాటు మిల్లర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన సహాయ సహకారాలు అందిస్తామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం కలెక్టర్ శిబిర కార్యాలయంలో 2025/26 కాటన్ మార్కెట్ యంఎస్పి కింద పత్తి సేకరణకు సంబంధించి మిల్లర్లు, అధికారులతో కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు ఎల్1,ఎల్2, ఎల్3, ఎల్4 ఎంపిక విధానం వల్ల జిల్లా పరిధిలో మొత్తం 22 జిన్నింగ్ మిల్లులకుగాను 10 మిల్లులో కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదని, మిల్లర్లతో పాటు రైతులు ఇబ్బందులు పడకుండా ఇరువురికి సహాయ సహకారాలను అందించేలా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. రైతులు పండించిన పంటలను మిల్లుల సామర్థ్యాన్ని బట్టి పూర్వ జిల్లాల పరిధిలో యాప్ ద్వారా రైతులే మిల్లులను ఎంచుకో గలుగుతారని, మిల్లుల సామర్థ్యాన్ని మించి పంట నిల్వలు ఉన్నట్లయితే, మరో మిల్లుకు పంటను తరలించుకునే అవకాశాన్ని సైతం రైతులకు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతు సమస్యల పరిష్కారానికి అధికారులతో పాటు మిల్లర్లు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దూర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకొని ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. సామర్థ్యం మేరకు మిల్లులకు పంటను తరలించాలని, తేమ శాతాన్ని పరిగణలోకి తప్పకుండా తీసుకోవాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు పంటను తరలించడానికి ముందే ఆరబెట్టుకొని ఆ తరువాతే కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఎం మార్కెటింగ్ నాగరాజు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నారాయణ, మిల్లర్లు పాల్గొన్నారు.



మెదక్‌లో ఎంపి రఘునందన్‌రావును కలసిన బిజెపి నాయకులు

## ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించండి

**అధికారులకు ఎంపి రఘునందన్ రావు ఆదేశాలు**

**పాపన్నపేట, నవంబరు 4,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు జిల్లా అధికారులను ఆదేశించినట్లు బీజేపి మండల అధ్యక్షుడు సంతోష్పురి తెలిపారు. మంగళవారం తాము పాపన్నపేట మండలంలో నెలకొన్న వలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కాగా ఒకవైపు వర్షాలు కురుస్తుండటతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకు పోతున్నాయని తెలవగా, ఆయన అధికారులతో మాట్లాడి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. తేమ సాకుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదని చెప్పినట్లు తెలిపారు.తమ వెంట సలువురు మండల బీజేపి నాయకులు ఉన్నారన్నారు.

## అన్నదానం మహాదానం : నంగునూరి సత్యనారాయణ

**గజ్వేల్ టౌన్, నవంబరు 4 (ప్రభాతవార్త):** ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం చాలా గొప్పదని మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ అన్నారు. మంగళవారం అమావాస్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ పట్టణానికి చెందిన గంజి లక్ష్మయ్య ఝాన్సీల ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు చండవ్వ, లింగయ్యల జ్ఞాపకార్థం పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని అన్నారు. గంజి లక్ష్మయ్య వారి ఇంటి వద్దనే గోశాల ఏర్పాటుచేసి గోవులకు సేవ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, నంగునూరి చిన్నరాములు, గందె సంతోష్, నాగేందర్, కైలాస ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో నవీన్‌యాదవ్ గెలుపు తథ్యం

**-యాదవ సంఘం మండల అధ్యక్షుడు కొనమైన కన్నాయాదవ్**

**గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త):** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యాదవ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షుడు కొనమైన కన్నాయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే నవీన్‌యాదవ్ గెలుపుకు కారణమవుతాయన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు తరిమికొట్టారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలతో పాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గురించి ఆలోచించే వ్యక్తులు లేరని, కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ పార్టీ పోటీకాదని, నవీన్‌యాదవ్ లక్ష మెజార్టీతో గెలుపొందడం తథ్యమన్నారు. నవీన్‌యాదవ్ గెలుపు కోసం గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ

**గజ్వేల్ టౌన్, నవంబరు 4 (ప్రభాతవార్త):** పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయంవద్ద మంగళవారం ప్రొద్దుటూరి విజయ్, శరణ్య దంపతుల ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, విజయ్ శరణ్య మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మల్యాల భద్రయ్య, కైలాస ప్రశాంత్, మల్యాల వెంకటేశం, జగ్గయ్యగారి శ్రీహరి, జిల్లా రాములు, కాపర్తి సంతోష్, కాశీనాథ్, సంతోష్, సురిపురం సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎన్‌సి.రాజమౌళి

## జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీత గెలుపు తథ్యం

**-మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి**

**గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని రాజీవ్‌నగర్‌తో పాటు వివిధ ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు ఖాయమని, మెజార్టీ కోసమే వేచి చూస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు మాగంటి సునీతకు బ్రహ్మరథం పడుతున్నారని, ఏ ఓటరును కదిలించినా కారు గుర్తుకే ఓటు వేస్తామన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ప్రజల్లో వ్యతిరేకత ఉందని, గత బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిందేమీలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత గెలుపు కోసం గజ్వేల్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రహీం, బొగ్గుల చందు, పంబాల అర్చన శివకుమార్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, బిఆర్ఎస్ నాయకులు ఆరిఫ్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి మద్రి స్వామి, రాష్ట్ర సోషల్ మీడియా సభ్యులు నవాజ్, బాకి స్వామి, కొనమైన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త):** కార్తీకమాసం సందర్భంగా మంగళవారం ప్రజ్ఞాపూర్‌లోని శ్రీపార్థివేశ్వరస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పురోహితుడు జితేందర్‌శర్మ చేతిరెడ్డి వెంకట్రాంరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బెజుగామ విఠల్‌శర్మ, తుమ్మ శ్రీనివాస్, మామిడి సురేష్, బెజుగామ రవీందర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణరావుకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు

**గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల మృతిచెందడంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు అధ్యక్షులు ఎక్కలదేవి కనకరాజు, బిఆర్ఎస్‌వి పట్టణ ఉపాధ్యక్షుడు రాచకొండ సాయిమహేష్‌తో పాటు హనుమంతరెడ్డి, నరేష్‌యాదవ్‌లు హైదరాబాద్‌కు వెళ్లి హరీష్‌రావు నివాసంలో సత్యనారాయణరావు చిత్రపటానికి నివాళులర్పించారు.



సత్యనారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు

# ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 100 ఏళ్ల ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమిస్తామని, ప్రభుత్వాలు ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలలో అర్హులకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రశ్నిస్తూనే ఉంటామని సీపీఐ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ, కౌన్సిల్, ప్రజా సంఘాల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఎర్ర జెండానే భరోసా అని, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సీపీఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, డిసెంబర్ 26న ఈ దేశంలో సీపీఐ పార్టీ 100 ఏళ్ల పూర్తి చేసుకోబోతుందని, ఈ ఎర్రజెండా మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సీపీఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ కార్యకర్తలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో, పట్టణంలో పార్టీ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని సూచించారు. ప్రతీ కార్యకర్త ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్రజెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలలో అర్హులైన వారందరికీ ప్రాధాన్యత ఇవ్వకుండా అనర్హులకు ఇస్తే భారత కమ్యూనిస్టు పార్టీగా చూస్తూ ఊరుకోం అని, అధికారులు పారదర్శకంగా అర్హులకు అందించే విధంగా దృష్టి సారించాలని కోరారు. డిసెంబర్ లో 26 తేదీన సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో 10 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నారని, సభ విజయవంతం కోసం జిల్లా నుండి కార్యకర్తలను తరలిస్తామని, శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతాలను నిర్వహించి ప్రజలు సీపీఐ పార్టీ చరిత్ర వివరింపజేస్తామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీకార్యకర్తలు పూర్తి అవగాహనతో ప్రజా సమస్యలపై స్పందించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానందరెడ్డి, కొమ్ముల భాస్కర్, కిష్టపురం లక్ష్మణ్, యెడల వనేశ్, జేరిపోతుల జనార్ధన్(జెజె), పిల్లి రజిని, జిల్లా కౌన్సిల్ సభ్యులు గజాభీమకర్ బన్సీలాల్, వేల్పుల శ్రీనివాస్, శివలింగ కృష్ణ, మిట్టపల్లి సుధాకర్, ఆది రంగారెడ్డి, రామగల్ల నరేష్, సంగెం మధు, బొజ్జపురి రాజు, స్వర్గం రాజేశం, ముంజ గోపి, కత్తుల భాస్కర్ రెడ్డి, ఎస్కె హారిఫ్, బండారు లక్ష్మణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేల నష్టపరిహారం అందించాలి

**కోహెడ, నవంబరు 4, ప్రభాతవార్త :** తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం అందివాలని న్యాయవాది కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం కోహెడ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తు సంబవించినప్పుడు రైతులకు భరోసా కల్పించే ఇన్సూరెన్స్ కంపెనీలు రైతులకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రతీసీజన్‌లో రైతులు పంటల నమోదు చేసుకుంటున్న ప్రభుత్వాలు విపత్తు సమయంలో వారికి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు ఇన్సూరెన్సు చేయించుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కంది సత్యనారాయణరెడ్డి, రైతులు తోట సమ్మయ్య, మల్లేశం, తిరుపతి, రాజిరెడ్డి, కొండయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## నేడు సిద్ధప్ప ఆశ్రమంలో గురుపూజోత్సవం

**కోహెడ, నవంబరు 4, ప్రభాతవార్త :** కోహెడ మండలం గుండారెడ్డిపల్లిలోగల సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో(నేడు) బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో తెలంగాణ వేమనగా ప్రసిద్ధిగాంచిన సిద్ధప్ప విగ్రహం వద్ద ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నేడు సిద్ధప్ప వరకవి చిత్రపటంతో గ్రామంలో ఊరేగింపు జరిపి, అనంతరం ఆశ్రమంలోగల సిద్ధప్ప వరకవి సమాధివద్ద గురుపూజోత్సవం, కార్తీక పౌర్ణమి వేడుకలు జరుపి సరస్వతీ పూజ, గాయత్రి యజ్ఞం, భజనలతో పాటు అన్నదానాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి సిద్ధప్ప భక్తులు, అభిమానులు, శిష్యులు అధిక సంఖ్యలో హాజరు కానున్నారని, పౌర్ణమి వేడుకలకు ఆశ్రమాన్ని సిద్ధం చేసినట్లు బాధ్యులు అనంతవరం మాణిక్యలింగం తెలిపారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు శ్రీనివాస్**

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త :** తుఫాను వల్ల పంటలు నష్టపోయిన ప్రతీ రైతును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెన్నబోయిన శ్రీనివాస్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ వచ్చిన తుఫానును ప్రభుత్వాలు జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు. రైతులు వరుస తుఫాన్‌లతో ఆగమౌతున్నారని, ఆరుగాలం కష్టపడి పంటలు పండించి దేశానికి అన్నం పెట్టె రైతులు నేడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. నాలుగు నెలల కష్టం చేతికందే సమయంలోనే తుఫాను ప్రభావంతో పంటల నష్టంతోపాటు పాడిపశువులు చనిపోవడం, వాగులలో ప్రజలు కూడా కొట్టుకుపోయారని గుర్తు చేశారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయం అందించాలని కోరారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి**

**నంగునూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి మొలకలు రావడానికి కారణం పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమే అని అన్నారు. మంగళవారం నంగునూరు మండలంలోని అక్కెనపల్లి, ఖాతా కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని బిఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, రంగు రాజుగౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం సవితి ప్రేమ వలకపోస్తుందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లను ప్రారంభిచడంలో జాప్యం వల్ల నేడు రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించి కొనుగోలు చేయాలని అలాగే పంట నష్టపరిహారం 25 వేల రూపాయలు తగ్గకుండా అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి నిరసనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఉల్లి చిన్న మల్లయ్య, చెలికాని మల్లేశం, దేవులపల్లి కనకయ్య పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబానికి బియ్యం అందజేత

**చేర్యాల, నవంబరు 4, ప్రభాతవార్త :** మండలంలోని ఆకునూరు గ్రామం బీద కుటుంబానికి చెందిన తిరుపతి కూతురు వివాహానికి చేర్యాల పట్టణానికి చెందిన బచ్చు మురళి 50 కిలోల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ అక్బర్ పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శనం చేసుకున్న ఆహార భద్రతా కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



అమ్మవారిని దర్శనం చేసుకున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

**పాపన్నపేట, నవంబరు 4,ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాతను ఆహార భద్రతా కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారు మంగళవారం ఏడుపాయలకు చేరుకోగా అధికారులు, పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు వన దుర్గ భవాని మాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. వారి వెంట అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీఓ మైపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస చారి తదితరులు ఉన్నారు.

## భగర్బ జలాల సమృద్ధికి వాటర్ సంస్థ కృషి



భూగర్బ జలాల పెంపునకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**సిర్గాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త:** ఎస్టీ రైతులకు చెందిన భూముల్లో భూగర్బ జలాల అభివృద్ధికి వాటర్ సంస్థ ద్వార చేపట్టిన నీటి నిల్వ కుంటలు విజయవంతంగా పూర్తయినట్లు ప్రాజెక్టు మేనేజర్ రవిప్రసాద్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కిషన్‌నాయక్ తండాలో ప్రజలకు, రైతులకు నీటి నిల్వపై అవగాహన కల్పించారు. రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చిన రైతులు, డబ్ల్యూఎస్ ప్రతినిధులకు ఈ శిక్షణ ఇచ్చారు.

## హరీష్‌రావును పరామర్శించిన రైతు సంఘం నేతలు

**సదాశివపేట, నవంబరు 4 (ప్రభాతవార్త):** మంజీర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాజీ మంత్రి హరీశ్‌రావును పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సత్యనారాయణరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్ తో పాటు పోలీస్ మహేష్, మల్లికార్జున శెట్టి, పట్లోళ్ల చంద్రప్ప, జగదీశ్వర్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మంజీర రైతు సంఘం నాయకులు

## గుమ్మడిదలలో ఘనంగా సదర్




జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, నవంబరు 4, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీలో సోమవారంరాత్రి యాదవసంఘం ఆధ్వర్యంలో సదర్ పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. పాడిపంటలు చక్కగా పండాలని గోవులను పూజించి దున్నపోతులను అలంకరించి ప్రత్యేకపూజలు, మంగళహారతులు ఇచ్చారు. దున్నపోతువిన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సాపూర్ మున్సిపాలిటీ మాజీచైర్మన్ మురళియాదవ్, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతిసంవత్సరం సదరు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న యాదవులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మీకాంత్‌రెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు సదానందరెడ్డి, యాదవసంఘం సోదరులు నారాయణయాదవ్, లడ్డూయాదవ్, దాసరి సాయియాదవ్, మురళియాదవ్, వాసుయాదవ్, బాబుయాదవ్, టింకుయాదవ్, శ్రీనాథ్‌యాదవ్, బాలుయాదవ్, భానుయాదవ్, దీపక్‌యాదవ్, నవీన్‌యాదవ్, రాజుయాదవ్, వినయ్‌యాదవ్, విజయ్‌యాదవ్, యశ్వంత్‌యాదవ్, సంఘం సభ్యులు మున్సిపల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇరాక్‌పల్లిలో లక్ష దీపోత్సవం



కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలిస్తున్న దేవిదాస్ మహారాజ్

**నాగల్‌గిద్ద, నవంబరు 4, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఇరకపల్లి మేఘానాయక్ తండా దగ్గరగల గుంపలో శ్రీదేవిదాస్ మహారాజ్ ఆధ్వర్యంలో కార్తీకమాస లక్ష దీపోత్సవ ఆకాష్‌దీప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చవాన్ మారుతి, జాదవ్, శివాజీ, పార్లల్ రాథోడ్, ఆడే దశరథ్‌లు తెలిపారు. సాయంత్రం 5గంటల నుంచి 8గంటల వరకు దీపోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతుందన్నారు. కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## నర్సారావుపేటలో పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు



పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు

**నారాయణఖేడ్, నవంబరు 4, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేటలోని శ్రీలక్ష్మి అనంతశయన పద్మనాభస్వామి ఆలయం బ్రహ్మోత్సవాల్లో మంగళవారం గోపాలకాల మహోత్సవం నిర్వహించారు. ఈమేరకు గ్రామస్థులు స్వామివారికి అర్చన, అభిషేకం పూజలు చేశారు. అనంతరం వార్కారి సంప్రదాయ పద్ధతిన భజనలుచేస్తూ శ్రీవారి శోభాయాత్ర, గోపాలకాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంవద్ద ఏర్పాటుచేసిన పెరుగుబుడ్డిని పగలగొట్టి అందులోని ప్రసాదాన్ని ప్రజలకు అందించడం జరిగింది. గ్రామంలోని వేదపండితులు, గ్రామపెద్దలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శ్రీనల్లపోచమ్మ ఆలయంలో కార్తీక దీపోత్సవము

**కౌడిపల్లి, నవంబరు 4, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లాలోనే రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయంలో నేడు కార్తీకమాసం శుద్ధపౌర్ణమిని పురస్కరించుకొని ఆలయంవద్ద కార్తీక దీపోత్సవము నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇంచార్జి ఈవో రంగారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 5గంటలకు గణపతిపూజ, అమ్మవారికి అభిషేకం కార్యక్రమాలను ఆలయ పూజారి శివప్ప, రాజేశ్‌లచేత వేదమంత్రాలనడుమ ఘనంగా జరపడుతాయని ఆయన అన్నారు. సాయంత్రం 6గంటలకు ఆలయ ప్రాంగణంలో గోపూజ, ధ్వజారోహణము, అమ్మవారి పల్లకీసేవ కార్యక్రమాల అనంతరం కార్తీకదీపోత్సవములో భాగంగా భక్తులచేత 10వేల దీపాలను వెలిగించడం జరుగుతుందని తెలిపారు. దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నాలని ఆయన పిలుపునిచ్చారు.

## సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు



సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తున్న దృశ్యం

**కౌడిపల్లి, నవంబరు 4, ప్రభాతవార్త:**
కార్తీకమాస పర్వదినమైన సోమవారం మండలపరిధిలోని సదాశివపల్లి గ్రామానికిచెందిన మహిళలు శ్రీసహస్ర ఆంజనేయస్వామి ఆలయంలో సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. గ్రామపురోహితులు దేశాయిపేట మెట్టు రాములుశర్మ, వేదమంత్రాలనడుమ శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను అత్యంత వైభవంగా జరిపించారు. అనంతరం వ్రతాలకు విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నవితరణ కార్యక్రమాన్ని గ్రామస్థులు చేపట్టారు. కార్యక్రమంలో సదాశివపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాంద్ర శోభనర్సింగ్‌రావు, ప్రభాకర్‌గుప్త, చేప్యాల రాయగిరిలతోపాటు గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా పుష్పనగేష్

**రామచంద్రాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:**
హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గలో జరుగనున్న శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపుకు మద్దతుగా ప్రచారంచేసేందుకు టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఎఐసిసి ఇంచార్జి మీనాక్షినటరాజన్ ఏర్పాటుచేసిన 16మంది కో-ఆర్డినేషన్ కమిటీలో రామచంద్రాపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్‌కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్‌ను నియమించారు. కమిటీ చైర్మన్‌గా హైద్రాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వ్యవహరించనున్నారు.

# తెల్లాపూర్‌లో అభివృద్ధి పనులకు అంకురార్పణ

### -7కోట్ల 20లక్షల పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

**రామచంద్రాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:**
తెల్లాపూర్ మున్సిపాలిటీతో పాటు మున్సిపల్‌లో విలీనమైన గ్రామాలలో అభివృద్ధి పనులకు పరుగులు పెట్టిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్ పరిధిలో 7కోట్ల 20లక్షల రూపాయలతో చేపట్టే సిసి రోడ్డు, అంతర్గత మురుగుకాల్వలు, ప్రహరీ గోడల నిర్మాణ పనులకు అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజాకార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పూర్తి పాదర్శకతతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందచేస్తున్నామన్నారు. విలీన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నట్లు గుర్తుచేశారు. అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, నాయకులు సోమిరెడ్డి, దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కాశీరెడ్డి, కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెల్లాపూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ గృహాలు

-రాజుగౌడ్



నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, నవంబరు 4, ప్రభాతవార్త:**
గుమ్మడిదలమండలం నల్లవల్లిగ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజు గౌడ్, కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు పులిమామిడి రవి, నల్లవల్లిగ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ గృహనిర్మాణ పనులను పర్యవేక్షించారు. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పెద్దంగాళ్ల మహేష్ ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకంలో నిర్మిస్తున్న ఇంటిని మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యం, అని మరోమారు రుజువు అయింది. ప్రతి ఒక్కరికి పథకాలు అందేవిధంగా చూసే ప్రభుత్వమే కాంగ్రెస్‌పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, బాబుఖాన్, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయినగర్ కాలనీలో బోర్‌వెల్ ఏర్పాటు



బోర్‌వెల్ డ్రిల్‌కు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీలో థీమ్ పార్క్ వద్ద నీటి సమస్యను పరిష్కరించేందుకు మంగళవారం బోర్ వెల్ ఏర్పాటుకు కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించి బోరుడ్రిల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. త్వరలోనే నూతనంగా కమ్యూనిటీ హాల్, బాత్‌రూం పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నామన్నారు. కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజల అభిమానాన్ని చూరగొంటామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వీర్‌శెట్టి, గోవర్ధన్‌రెడ్డి, బ్రహ్మ రాజు, రాజ్‌కుమార్, సంగప్ప, శంకర్, నాగరాజు, భాస్కర్, శ్రావణ్, చెన్నప్ప, నాగేశ్వర్‌రావు, కుమ్మరి సత్యనారాయణ, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి

-కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు



మాట్లాడుతున్న కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు

**నారాయణఖేడ్, నవంబరు 4, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో రాజీవ్ యువవికాస్ పథకంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డిమాండ్‌చేశారు. మంగళవారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రప్రభుత్వం ప్రకటించినటువంటి రాజీవ్ యువవికాస్ పథకంలో చాలా నిరుపేద యువకులు పేద వర్గానికి చెందిన లబ్ధిదారులకు రాష్ట్రప్రభుత్వం జూన్ 2వ తారీఖున రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కాని ఇప్పటికీ నాలుగైదు నెలలు అవుతున్నా, లబ్ధిదారుకు ఎలాంటి రుణాలు మంజూరు చేయకపోవడం సరైన పద్ధతికాదని అన్నారు. ఇప్పటికైనా లబ్ధిదారులందరికీ రుణాలు మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల పెద్ద ఎత్తున లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సంక్షేమహాస్టల్లో పెంచిన మెస్‌చార్జీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్నిహామీలు ఇచ్చుకుంటూ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గణపతి, మోహన్, శివానంద్, రఘు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు



మండలస్థాయి పోటీల్లో సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థులు

**న్యాల్‌కల్, నవంబరు 4, ప్రభాతవార్త:**
సమగ్రశిక్ష, టి-సాట్ సంయుక్తంగా మండల పరిధిలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండలస్థాయి పోటీలలో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలో ఆయాపాఠశాలల్లో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న యం.శృతి (మిర్జాపూర్-బి జడ్పిహెచ్ఎస్), ఉపన్యాస పోటీలో జకియా భాను (హద్నూర్ జడ్పిహెచ్ఎస్), క్విజ్ పోటీలో సి.శేషు (జడ్పిహెచ్ఎస్ మిర్జాపూర్(బి)లు ప్రథమస్థానంలో నిలిచి సర్టిఫికెట్లు దక్కించుకుని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, ఆయాగ్రామాల్లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల (రేజింతల్, హద్నూర్, మామిడ్గి, చీకూర్తి, న్యాల్‌కల్) ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు

-తహసీల్దార్ వంశీకృష్ణ

**పుల్‌కల్, నవంబరు 4, ప్రభాతవార్త:**
విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుంటే భవిష్యత్తు బంగారుమయం కావడం తథ్యమని తహసీల్దార్ వంశీకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన పుల్‌కల్‌లోని ఎస్సీ బాలుర వసతిగృహంలో విద్యార్థులకు మంగళవారం స్వెటర్లు, బెడ్‌షీట్‌లను అందచేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైనవిద్య, నాణ్యమైనభోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. విద్యార్థులు తమ సమస్యలను వార్డెన్ దృష్టికి తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, వసతిగృహం వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల ఒకటి నుండి డిపాజిట్ సేకరణ

-డిసిసిబి మేనేజర్ దీపక్‌కుమార్

**పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త:**
జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుండి 30 వరకు డిపాజిట్లసేకరణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ దీపక్‌కుమార్ వెల్లడించారు. మాస ఉత్సవాలలో భాగంగా ఆయన మండలకేంద్రమైన పాపన్నపేటలో మాట్లాడారు. ఇందులో భాగంగా స్వర్ణానిధి డిపాజిట్ పథకం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ పథకంలో భాగంగా 444 రోజులకుగాను అత్యధికంగా 7.75శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. సీనియర్ సిటిజన్లకు 8.25శాతం వడ్డీ ఇస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. తమ బ్యాంకులో లాకర్ సౌకర్యంతోపాటు గోల్డ్ లోన్ సౌకర్యం ఉందని వెల్లడించారు.

# పత్తిరైతులకు గుదిబండలా నూతన స్లాట్



మాట్లాడుతున్న మర్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి

**మునిపల్లి, నవంబరు 4, ప్రభాతవార్త:**
పత్తి రైతులకు నూతన స్లాట్ విధానం గుదిబండలా మారిందని రాయికోడ్ మర్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మునిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన స్లాట్ విధానాన్ని రద్దు చేసి రైతుల హక్కులను పరిరక్షించాలన్నారు. గతంలో ఉన్న నిబంధనలతో రైతులు కన్నీళ్ళను దిగమింగుకుంటూ ఉండగా, మళ్లీ కొత్తగా స్లాట్ అనే నూతన విధానం ప్రవేశపెట్టి వారిని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తెలంగాణరాష్ట్ర వ్యవసాయ శాఖ విచారణ చేసి పంటల వివరాలు నమోదు చేసే క్రమంలో రైతుల ఆధార్, పట్టాదారు పాసు పుస్తకాలు, బ్యాంక్ వివరాలు సేకరించి ఈ క్రాప్‌లో నమోదు చేయడం, ప్రత్తి రైతులు పంట అమ్ముకునే సందర్భంలో వారు ప్రత్యక్షంగా వచ్చి ఫోటో దిగాలి అనేనిబంధన వారిని ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. వయోవృద్ధులు, వికలాంగులు, వలస వెళ్లిన వారికి, ఈనిబంధనలు నరకప్రాయం అవుతున్నాయన్నారు. చదువురాని రైతులకు ఈ నిబంధన సమస్యగా మారుతుందన్నారు. ఈనిబంధన వారికి పెద్ద గుదిబండ అవుతుందని, వాళ్లకు ఓటిపి విధానం తెలియదని, ఒక రైతు 4 లేదా 5 సర్వే నెంబర్‌లు కలిగి ఉంటే ప్రతి సర్వే నెంబర్‌కి ఒక రిజిస్ట్రేషన్ ఐడి వస్తుంది. ఇలా 5 ఓటిపిలు వస్తాయి, పంటను అమ్ముకునే సందర్భంలో అన్నిసార్లు తన పంటతో కూడిన వాహనాన్ని మిల్లులో అనేకసార్లు తిప్పడం వలన ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. గతంలో ఉన్న ఒక ఎకరానికి 11.74 క్వింటాళ్ల కొనుగోలు పరిమితిని 7.00 క్వింటాళ్లకు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రత్తిరైతుల గుండెలను భగ్గుమనేలా చేసిందన్నారు. కావున ఈవిషయంలో పార్టీలకు అతీతంగా రాష్ట్ర రైతులు పడుతున్న కష్టాల గురించి అందరూ కలసి కట్టుగా పోరాడి దక్షిణాది రాష్ట్రాల రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తోన్న సిఎండి లలిత్‌గుప్తాని ఆపదవినుండి తొలగించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, మాజీ ఎంపిటిసి పాండు, నాయకులు సంగమేశ్వర్, మాజీ కోఆప్షన్ సభ్యులు రహీం, మహేష్, రసూల్‌పటేల్, విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి

**పుల్‌కల్, నవంబరు 4, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందచేశారు. ఈసందర్భంగా దుర్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి సి.దామోదర్ రాజనర్సింహ సూచనల మేరకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 44మందికి లక్ష116రూపాయల చొప్పున 44.5లక్షల రూపాయల చెక్కులను పంపిణీచేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, డిసిసిబి మాజీడైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, గోవర్ధన్, నందికంటి శ్రీనివాస్‌ముదిరాజ్, తలారి అంజయ్య, బోయిని శ్రీనివాస్‌ముదిరాజ్, దిగోల దుర్గయ్య, కుమ్మరి లింగం, ప్రభాకర్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఇమ్రాన్, మన్నె విఠల్, సంగమేశ్వర్‌గౌడ్, సురేందర్‌గౌడ్, ఎర్రోల్ల శేఖర్, గణపతి, సాయిలు, సత్తార్‌పటేల్, మ్యాతరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పిఎంశ్రీ పాఠశాలగా ముస్తాపూర్ జడ్పిహెచ్ఎస్

-సన్మానం అందుకున్న ప్రధానోపాధ్యాయులు



పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న అధికారులు

**అల్లాదుర్గం, నవంబరు 4, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉత్తమ పిఎం శ్రీ పాఠశాలగా ఎంపిక చేశారు. 2024-25 విద్యాసంవత్సరంలో ఆయా అంశాలలో నిర్వహించిన కార్యక్రమాలను పరిశీలించి ముస్లాపూర్ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా రాష్ట్ర విద్యాసంచాలకులు నవీన్ నికోలస ఎంపికచేస్తూ ప్రకటించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన పిఎంశ్రీ ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్‌ను ఎఎస్‌పిడి రాధారెడ్డి, జెడి రాజీవ్, వెంకటనర్సమ్మలు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎంపికైయేందుకు కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి రాధా కిషన్, మండల అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించి అభినందించారు.

## ఆర్టీసి సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలి

-ఉద్యోగులను సన్మానించిన ఎమ్మెల్సీ దంపతులు



ఆర్టీసి ఉద్యోగులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ దంపతులు

**రామచంద్రాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:**
తక్కువఖర్చుతో భక్తులు పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పించిన, ఆర్టీసి సేవలను ప్రతి భక్తుడు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలు సూచించారు. మంగళవారం రామచంద్రాపురంలోని ఎమ్మెల్సీ తన నివాసంలో ఆర్టీసి హెచ్‌సియు డిపో మేనేజర్ శ్రీనాథ్‌గౌడ్, ఎండి ఇసాక్, పటాన్‌చెరు మేనేజర్ ఎండి అక్బర్‌లతోపాటు పలువురు ఉద్యోగులను ఎమ్మెల్సీ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు వాహనాలతో పోలిస్తే తక్కువఖర్చుతో సురక్షితంగా భక్తులు పుణ్యక్షేత్రాలను దర్శించుకునేలా ఆర్టీసి సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీమణి బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు.

## వీధివ్యాపారులకు గుర్తింపుపత్రాలు అందజేత

**నారాయణఖేడ్, నవంబరు 4, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పురపాలకసంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జె.జగ్జీవన్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు స్ట్రీట్ వెండర్ గుర్తింపు పత్రాలను మునిసిపల్ కమిషనర్ జె.జగ్జీవన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారాలు వ్యక్తిగత బ్యాంకు ఋణాలు, సంఘాలను ఏర్పాటు చేసుకొని బ్యాంకు ద్వారా ఋణాలను తీసుకొని వ్యాపారాలను ఆభివృద్ధి చేసుకోవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకట శివయ్య, మున్సిపల్ మెప్మా టిఎంసి అనిత, ఆర్‌పిలు, మహిళాసంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, వీధి వ్యాపారులు పాల్గొనడం జరిగినది.

## నేటి నుండి విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం

**నారాయణఖేడ్, నవంబరు 4, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్‌రోడ్ శివనగర్ కాలనీలో ప్రతిష్ఠాత్మకంగా ధార్మికులు, దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామి, నవగ్రహ, నందీశ్వర, నాగగణపతి, అభయాంజనేయస్వామి స్థిర ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకటరావు, మన్మథాకిషోర్, మఠం గంగాధర్‌స్వామి, మఠం చంద్రశేఖరస్వామి, వెంకట్, సాగర్, సాయిబాబా, పాండు రంగరెడ్డి తదితరులు తెలిపారు. పూజ్యశ్రీ మాధవానంద సరస్వతిస్వామి దివ్యాశీస్సులతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నేడు ఉదయం 8.30నిమిషాలకు విఘ్నేశ్వర పూజ, గురువందనం, గోపూజ, శాంతిమంత్రం, అదేవిధంగా 6న నిత్యపూజ కార్యక్రమం, 7వ తారీకున హోమం, యజ్ఞాలు, ప్రాణప్రతిష్ఠ, కళ్యాణం, వేదం, ఆశీర్వాదాలు వుంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి చంద్రశేఖర్‌మహారాజ్, శివాచార్యమహారాజ్, బర్దీపుర మహారాజ్, కాశీనాథ్‌మహారాజ్, దేవాగిరిమహారాజ్, అంబదాస్‌మహారాజ్, సంగ్రామ్ మహారాజ్, కరన్‌మహారాజ్ హాజరవుతారని, ఈకార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## కెజిబివి మాసాయిపేటలో ఖాళీపోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**వెల్దుర్తి, నవంబరు 4, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మాసాయిపేటలోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో ఖాళీపోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆపాఠశాల స్పెషల్ అధికారి కృష్ణతేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాసాయిపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో హెడ్ కుక్ ఒకటి, అసిస్టెంట్ కుక్ రెండు, అటెండర్ 1, డే వాచ్‌మన్ ఒకటి, నైట్ వాచ్‌మన్ ఒకటి, స్వీపర్ అండ్ స్కావెంజర్ ఒకటి ఖాళీలు ఉన్నాయని వాటికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకునేవారి వయసు 18సంవత్సరాల నుండి 45సంవత్సరాలలోపు ఉన్న మహిళలు అర్హులని ఆమె అన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను వెల్దుర్తి మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సమర్పించాలన్నారు. పదో తరగతి విద్యార్హత కలిగి ఉండాలని అన్నారు. స్వీపర్, అసిస్టెంట్ స్వీపర్‌కు ఏడవ తరగతి చదివినవారు అర్హులని స్పెషల్ అధికారి కృష్ణతేజ తెలిపారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అర్హతగల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈమేరకు పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 8వ తేదీ లోపు వెల్దుర్తిలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సమర్పించాలని ఆమె సూచించారు.